


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 348 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 18 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥


VOLUME :12 ISSUE :348 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 18 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు..

### దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

### వైసీపీకి చంద్రబాబు సవాల్



- మెగా డీఎస్సీ నియామకాల్లో అంతా పారదర్శకమేనన్న సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం
- డీఎస్సీపై వైసీపీది హిట్ అండ్ రన్ తరహా దుష్ప్రచారం అంటూ ఫైర్
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రతిపక్షానికి సవాల్
- 148 రోజుల్లో 15,941 ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని వెల్లడి
- అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**మెగా డీఎస్సీ నియామకాల్లో ఒక్క డీవియేషన్ కూడా జరగలేదని, ప్రతిభ ఆధారంగానే అత్యంత పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై వైసీపీ చేస్తున్నది కేవలం హిట్ అండ్ రన్ ఆరోపణలేనని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించాలని ఆయన సవాల్ విసిరారు. ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్ జీ వృద్ధులతో ఫేక్ ప్రదర్శనలు చేయిస్తూ డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇవాళ శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు.

**విద్యాభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది**

విద్యార్థులకు మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే వారే అత్యుత్తమ మానవ వనరులుగా తయారవుతారని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, మహిళా యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, మండలానికి ఓ జూనియర్ కాలేజీ, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు.

2019-24 మధ్య ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయని పాలకులు, విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారని

- మిగతా 2లో



### నాగబాబుకు కీలక పదవి..

### కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

- ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా నాగబాబు నియామకం
- రాష్ట్రంలో పచ్చదనాన్ని విశేషంగా పెంచడమే ఈ కమిటీ లక్ష్యం
- పర్యావరణ సమతుల్యత, అడవుల విస్తరణే ప్రధాన లక్ష్యం

- మిగతా 2లో



### అది నేరమా?..

### టీచర్ల సస్పెన్షన్‌పై వైఎస్ జగన్ ఫైర్!

- టెట్ నుంచి మినహాయింపు కోరిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారన్న జగన్
- చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం
- ఇది కక్ష సాధింపు చర్యేనని సోషల్ మీడియాలో విమర్శలు
- సస్పెన్షన్లు ఎత్తివేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- టీచర్లకు న్యాయపరంగా అండగా ఉంటామని హామీ

**పెన్ పవర్ డెస్క్:**ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను కలిసిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ నేడు సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. "మొదటి రోజు వైఎస్సార్ కడప జిల్లా టీచర్ల సంఘం వారిని, రెండో రోజు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల టీచర్లను సస్పెండ్ చేశారు. ఆ ఐదుగురు ఉపాధ్యాయులను ఎందుకు సస్పెండ్ చేశారు? వారు చేసిన నేరం ఏమిటి?" అని జగన్ సూటిగా ప్రశ్నించారు. సర్వీసులో చేరినప్పుడు లేని టెట్ నిబంధనను ఇప్పుడు అమలు చేయడంతో లక్ష మందికి పైగా సీనియర్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిబంధన నుంచి మినహాయింపు కోరుతూ తమకు అండగా నిలిచిన ఎంపీల సహకారంతో కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం

- మిగతా 2లో



### నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం

- డీఎస్సీ అంశంపై శాసనమండలిలో వైసీపీ రచ్చ
- నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలన్న బొత్స సత్యనారాయణ
- నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపాటు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు మెగా డీఎస్సీ వివాదంతో తీవ్ర ఉద్రిక్తతల మధ్య ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం చేపట్టిన టీచర్ నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష వైసీపీ తీవ్ర

- మిగతా 2లో

### డిగ్రీ పూర్తి కాగానే క్రికెటర్ శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం

### అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

- మహిళా క్రికెటర్ శ్రీ చరణికి డిగ్రీ కాగానే ఉద్యోగం ఇస్తామని అసెంబ్లీలో మంత్రి లోకేశ్ ప్రకటన
- క్రీడలను ప్రోత్సహించడంపై ప్రజా ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని వెల్లడి
- పీవీ సింధు, జ్యోతి యర్రాజికి ఉద్యోగాలు ఇచ్చింది తామేనని గుర్తు చేసిన మంత్రి
- స్పోర్ట్స్ కోటా భర్తీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, ఆరోపణలు నిరాధారమని ఖండన

**పెన్ పవర్ డెస్క్:**భారత మహిళా క్రికెట్ జట్టులో అద్భుతమైన బౌలర్‌గా రాణిస్తున్న తెలుగు తేజం శ్రీ చరణికి త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఆమె డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వెల్లడించారు.

- మిగతా 2లో





### స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం

- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు

- మిగతా 2లో

### మా నడిమిట్లకొస్తే ఒమన్‌పై బాంబేస్తాం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్




**పెన్ పవర్ డెస్క్:**రాన్‌తో అమెరికాకు ఉన్న ఘర్షణ వాతావరణంలో మిడిల్ ఈస్ట్ దేశమైన ఒమన్ అడ్డు వస్తే ఆ దేశాన్ని నాశనం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం హెచ్చరించారు. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ గడువుకు కొన్ని రోజుల ముందు.. ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ హెచ్చరిక ప్రకటన చేశారు. "ఒమన్ అడ్డుపడితే, వాళ్ళను బాంబులతో నాశనం చేస్తాం," అని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా హాట్ టాపిక్?గా మారాయి. గత కొన్ని వారాలుగా, హోర్ముజ్ జలసంధి నుంచి నౌకా రవాణా నిర్వహణకు సంబంధించిన తాత్కాలిక ఏర్పాటు కోసం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఇరాన్ దౌత్యవేత్తలు ఒమన్ అధికారులతో చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. మిడిల్ ఈస్ట్ వార్‌లో అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఒకటిగా మారిన హోర్ముజ్ జలసంధిపై నియంత్రణ

- మిగతా 2లో

### యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

- యూపీలో ఓ జడ్జి నాలుగు నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి
- ముజఫర్‌నగర్ అదనపు సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ తీర్పులు
- న్యాయవాది హత్య, దోపిడీ వంటి 10 తీవ్రమైన కేసుల్లో ఈ శిక్షలు ఖరారు

- మిగతా 2లో



### విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకుంటే..

### జీతంలో 20శాతం కోత



**పెన్ పవర్ డెస్క్:**బహుభార్యత్వం నిషేధం దిశగా కీలక చర్యలు చేపడుతోన్న అస్సాం ప్రభుత్వం.. తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగుల జీతంలో కోత పెట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సోమవారం ఈ కీలక ప్రకటన చేశారు. "ప్రభుత్వ ఉద్యోగి

- మిగతా 2లో



### బీజేపీ కొత్త టీమ్‌లో ఏపీకి 3 కీలక పదవులు..

### తెలంగాణకు నో ప్లేస్!

- బీజేపీ కొత్త జాతీయ టీమ్‌ను ప్రకటించిన నితిన్ నబిన్
- ఏపీ నుంచి ముగ్గురికి కీలక పదవులు
- పురందేశ్వరి, రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్ష పదవులు
- విష్ణువర్ధన్ రెడ్డికి జాయింట్ కో-ఆర్డినేటర్ బాధ్యత
- స్మృతి ఇరానీకి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి

**పెన్ పవర్ డెస్క్:**బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కొత్త జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురికి కీలక బాధ్యతలు దక్కాయి. డి. పురందేశ్వరి,

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# జగన్ కూటమిపై మానసికంగా గెలిచినట్లేనా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలకు జనం పోటెత్తుతున్నారు. ఒకరకంగా ఇది కేవలం తన పార్టీలో మానసిక స్థైర్యాన్ని ధైర్యాన్ని నింపడమే కాదు..ప్రత్యర్థులను కూడా ఆలోచనలో పడేస్తున్నాయి. కూటమిలోని అన్ని పార్టీలు జగన్ పర్యటనలకు వచ్చే జనసందోహాన్ని చూసి బయటకు విమర్శలు చేస్తున్నప్పటికీ లోలోపల మాత్రం వైసీపీ కొంత పుంజుకుందన్న అభిప్రాయం వినిపిస్తుంది. ఎంత అంటే ఇప్పుడే చెప్పలేం కానీ ఆయన తన ఓటు బ్యాంకును మరింత బలపర్చుకునే రీతిలోనే జగన్ పర్యటలను కొనసాగిస్తున్నారని ఖచ్చితంగా ప్రత్యర్థులు కూడా అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా జాగ్రత్తలు పడుతున్నారు. ఎవరికి వారే తమ నియోజకవర్గాల్లోనూ, కూటమి పార్టీల అధినేతల ఆలోచనల్లోనూ ఇదే రకమైన అభిప్రాయం ఉంది. కానీ దానిని ఎవరూ బయటకు చెప్పుకోలేరు. అలాగని కొట్టిపారేయలేని పరిస్థితి.

### అసంతృప్తి ఉందని ...

కొంత అధికార పార్టీపైన, ప్రభుత్వంపైన, స్థానిక ఎమ్మెల్యేలల పైనా ప్రజల్లో అసంతృప్తి ఉందని జగన్ పర్యటనలను చూస్తుంటే తెలుస్తుందని అధికార పార్టీ నేతలే అంటున్నారంటే జగన్ కొంత వరకూ ప్రత్యర్థులను మానసికంగా గెలవడంలో సక్సెస్ అయినట్లే. ఇక ఆయన తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు ఎలక్షనీరింగ్. మళ్లీ తన బొమ్మతోనే గెలుస్తామనుకుంటే వీలు కాదు. ఎందుకంటే కూటమి విడిపోయే అవకాశాలు లేవు. కలసి ఉన్నంత వరకూ జగన్ అధికారంలోకి రావడం కష్టమే. కూటమి కలసి ఉన్నా పవర్ లోకి రావాలంటే అందరికీ ఆలోచనల్లో భాగస్వామ్యం కల్పించాలి. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల వద్ద తన బలగాన్ని ధైర్యంగా మోహరించగలగాలి. అవి జరగకుంటే 2024 ఎన్నికల ఫలితాలు తిరిగి రిపీట్ అవ్వవన్న గ్యారంటీ లేదు. అందుకే జగన్ పర్యటనలకు వచ్చిన జనాన్ని చూసి మురిసిపోయి...పరవశించి... మళ్లీ పాత పద్ధతికే అలవాటు పడితే దెబ్బతినడం ఖాయం. ప్రత్యర్థులు జగన్ మైండ్ సెట్ అలాగే ఉంటుందని భావించి కొంత వరకూ భరోసాగా ఉన్నారు.

### క్యాడర్ లో ఉత్సాహం...

వైఎస్ జగన్ జిల్లాల పర్యటనలు, ప్రజల్లోకి వెళ్లడం వల్ల ఆయనలో మరియు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, ధైర్యం పెరుగుతున్నాయని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజా స్పందనను చూసి ఆయనలో పోరాట పటిమ బలపడుతోందని పార్టీ నేతలు అంటున్నారు. అయితే, రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఆయన పర్యటనలను విమర్శిస్తూ, అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేకనే ఇలా ప్రజల్లో ఉంటున్నారని ఆరోపిస్తున్నారు. జగన్ పర్యటనల ద్వారా కిందిస్థాయి నాయకుల్లో, కార్యకర్తల్లో ధైర్యం నింపే ప్రయత్నం జరుగుతోంది. పర్యటనలకు వస్తున్న జనసందోహం పార్టీలో నమ్మకాన్ని పెంచుతోందని వైఎస్సార్‌సీపీ అంటోంది. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా కేవలం బయట పర్యటనలు చేయడంపై అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా సరే.. జగన్ పర్యటనలతో ఇక అధికార పార్టీకి భయపడి ఎవరూ ఇంట్లో దాక్కునే పరిస్థితి లేదు. జెండా అందుకుని వీధుల్లోకి వచ్చే ధైర్యాన్ని మాత్రం జగన్ నింపగలిగారు. మూడు ప్రాంతాల పర్యటనలు శ్రీకాకుళం, తూర్పు గోదావరి, కర్నూలు పర్యటనలతో వైసీపీ ఉత్సాహం రెట్టింపయిందనే చెప్పాలి.

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే

# భారీ కుట్ర భగ్నం

- మొదటి పేజి తరువాయి

పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్?లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

షాజాద్ భట్టి నెట్‌వర్క్, ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు. పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# డీఎస్సీ నియామకాల్లో డీవియేషన్ లేదు..

- మొదటి పేజి తరువాయి

ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు 14 డీఎస్సీలు జరిగితే, వాటిలో 11 డీఎస్సీలను టీడీపీ, ఎన్డీయే ప్రభుత్వాల హయాంలోనే నిర్వహించి, అవినీతికి ఆస్కారం లేకుండా నియామకాలు చేపట్టామని వివరించారు.

### 148 రోజుల్లోనే పారదర్శకంగా నియామకాలు

గత పాలకులు ఐదేళ్లలో చేయలేని పనిని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలను కేవలం 148 రోజుల్లోనే పారదర్శకంగా భర్తీ చేశామని వివరించారు. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ల నుంచి హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియ వరకు అన్నీ కట్టుదిట్టంగా చేపట్టామన్నారు. 13 సబ్జెక్టులకు 42 వేల ప్రశ్నలను ఎంపిక చేసి, 154 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) విధానంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశామని తెలిపారు. మెరిట్ కమ్ రోస్టర్ విధానంలోనే పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేశామని, నియామక ప్రక్రియ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నాయని, ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఫిర్యాదుల పరిష్కారానికి జోనల్, రాష్ట్రస్థాయి కమిటీలతో పాటు అప్పీలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

### వైసీపీవి ఫేక్ ఆందోళనలు, కుట్రలు

డీఎస్సీపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. "గొడ్డలి పార్టీ నేతలు ఒడిశా కూలీలతో, 90 ఏళ్ల జగన్ జెన్‌జీ వ్యక్తులతో ఫేక్ ధర్నాలు చేయిస్తున్నారు. ప్రభుత్వంలో పనిచేసి రిటైరైన ఓ ఐఏఎస్ అధికారి, ఓ మాజీ మంత్రి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. వైసీపీ ఆరోపణలను సహించలేకే డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన టీచర్లే స్వయంగా రోడ్లపైకి వస్తున్నారని, మొన్న కర్నూలులో, నిన్న విజయవాడలో భారీగా ఆందోళనలు చేశారని గుర్తుచేశారు. "పిల్లలకు పాఠాలు చెబుతాం.. మా ప్రతిభను కించపరిస్తే గుణపాఠం కూడా చెబుతాం" అని వారు నినదించిన విషయాన్ని చంద్రబాబు సభ దృష్టికి తెచ్చారు.

### అసెంబ్లీకి రాకుండా పబ్జీలా?

తమ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ అని, కుట్రలు చేసే పార్టీలకు కాదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి. అడ్డంగా దొరికిపోతామనే భయంతో వారు సభకు రావడం లేదు. సిగ్గులేని ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి రాకుండా బయట పబ్జీలు ఆడుకుంటున్నారు. రెండున్నరేళ్లుగా సభకు రాకుండానే జీతాలు, ప్రివిలేజెస్ తీసుకుంటున్నారు. నా జీవితంలో ఇలాంటి పార్టీని చూడలేదు" అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనకు ప్రజల పట్ల పూర్తి బాధ్యత ఉందని, రాష్ట్రంలో ఎలాంటి కుట్రలు పనిచేయవని, ఉపాధ్యాయ నియామకాలు అత్యంత జవాబుదారీతనంతో జరిగాయని సీఎం పునరుద్ఘాటించారు.

# యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌కు చెందిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కేవలం నాలుగు నెలల కాలంలోనే 10 వేర్వేరు కేసుల్లో 22 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఈ వరుస తీర్పుల నేపథ్యంలో దేశంలో మరణశిక్షల అమలుపై మరోసారి విస్తృత చర్చ ప్రారంభమైంది.ప్రభుత్వ న్యాయవాది వెల్లడించిన వివరాల ప్రకారం, జడ్జి రవికుమార్ దివాకర్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో ఈ కీలక తీర్పులను వెలువరించారు. న్యాయవాది సమీర్ సఫీ హత్య కేసు, హోంగార్డు హత్య, హైవే దోపిడీ, ఆర్థిక లాభం కోసం కిడ్నాప్ చేసి హత్య చేయడం వంటి అత్యంత క్రూరమైన నేరాల్లో నిందితులకు ఈ కఠిన శిక్షలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో ఏడుగురికి, మే నెలలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టు 13 నాటికి మరో ఐదుగురికి మరణశిక్ష విధించారు. ఇటీవల ఆగస్టు 12న, 1999 నాటి కిడ్నాప్, హత్య కేసులో షానవాజ్‌కు, ఆగస్టు 13న షామ్లీ జిల్లాలో జరిగిన పవన్ కుమార్ హత్య కేసులో నలుగురికి ఉరిశిక్ష విధిస్తూ ఆయన తీర్పునిచ్చారు. జడ్జి దివాకర్ గతంలో బరేలీలో పనిచేస్తున్న సమయంలోనూ 13 మందికి మరణశిక్ష విధించిన చరిత్ర ఉంది. దీంతో ఆయన ఇప్పటివరకు తన పదవీ కాలంలో మొత్తం 35 మందికి మరణశిక్ష విధించినట్లయింది.

2022లో వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో వీడియోగ్రాఫిక్ సర్వేకు ఆదేశాలు జారీ చేసి జడ్జి రవికుమార్ దివాకర్ దేశవ్యాప్త గుర్తింపు పొందారు. అయితే, సెషన్స్ కోర్టు విధించిన మరణశిక్షలు అమలు కావాలంటే నిబంధనల ప్రకారం హైకోర్టు వాటిని ధ్రువీకరించాల్సి ఉంటుంది. అలాగే, ఈ తీర్పులను సవాలు చేస్తూ నిందితులకు సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది.

# అది నేరమా?..

- మొదటి పేజి తరువాయి

ఇవ్వడం నేరమా? అని జగన్ నిలదీశారు.తక్షణమే ఉపాధ్యాయుల సస్పెన్షన్లను రద్దు చేసి, వారికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ అన్యాయమైన సస్పెన్షన్లపై న్యాయపోరాటంలో టీచర్లకు వైసీపీ పూర్తి అండగా ఉంటుందని పేర్కొన్నారు. "మీ రెడ్ బుక్ అరాచక పాలన ఇప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయులను కూడా వదలడం లేదు. చంద్రబాబు గారూ.. నిజానికి మీరే కేంద్ర ప్రభుత్వాన్ని ఈ టెట్ నిబంధనను తొలగించాలని కోరాలి కదా? ఎన్డీఏలో భాగస్వామిగా ఉండి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు?" అని జగన్ విమర్శించారు.

"మీరు చేయాల్సిన పని చేయలేదు. సీనియర్ టీచర్ల సమస్యలను గాలికొదిలేశారు. మా పార్టీ ఎంపీల మద్దతుతో వారు తమ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే, దానికి రాజకీయ రంగు పులిమి సస్పెండ్ చేశారు. మీరు చేయలేని పనిని వారు చేయడానికి ప్రయత్నించడమే వారి తప్పా? ఒక సమస్యను పరిష్కరించాల్సింది పోయి, దానికి రాజకీయ దురుద్దేశాలు ఆపాదించడం దారుణం. ఇంతగా ఎలా దిగజారిపోయారు?" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ చంద్రబాబు గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి మూడో ఏడాది నడుస్తున్నా

మధ్యంతర భృతి (ఐఆర్), పీఆర్సీ హామీలు నెరవేర్చలేదని, ఐదు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. "చంద్రబాబు గారూ.. అధికార అహంకారంతో మీరు వ్యవహరిస్తున్న తీరును, మీ నియంతృత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. చివరకు మీ నీడను చూసి కూడా మీరు సహించలేని స్థాయికి చేరుకున్నారు" అని జగన్ విమర్శించారు.

## విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకుంటే.. జీతంలో 20శాతం కోత

- మొదటి పేజి తరువాయి

ఎవరైనా చట్టబద్ధంగా తన భార్య నుంచి విడాకులు తీసుకోకుండా ఆమెను వదిలేసి మరో మహిళతో వివాహ బంధం ఏర్పరుచుకుంటే.. ఆ వ్యక్తిపై చర్యలు తీసుకుంటాం. సదరు ఉద్యోగి జీతం నుంచి 20శాతం కోత విధించి.. ఆ మొత్తాన్ని మొదటి భార్య బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేస్తాం. అయితే, ఆ ఉద్యోగి మొదటి భార్య దీని గురించి ప్రభుత్వం వద్ద దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది" అని సీఎం హిమంత వెల్లడించారు.ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంతమంది విడాకుల ప్రక్రియ పూర్తికాకుండానే మరో మహిళతో కలిసి ఉంటున్న కేసులు వెలుగుచూసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు హిమంత తెలిపారు. విడాకుల అంశం కోర్టు వద్ద పెండింగ్‌లో ఉన్నా కూడా.. జీతంలో కోత కొనసాగుతుందని స్పష్టం చేశారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎదురుచూడకుండా మొదటి భార్యకు ఆర్థిక సహకారం అందించాలనేదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఇక, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల వేతనంలో 10శాతం కోత విధించనున్నట్లు హిమంత తెలిపారు.

## బీజేపీ కొత్త టీమ్‌లో ఏపీకి 3 కీలక పదవులు..

# తెలంగాణకు నో ప్లేస్!

- మొదటి పేజి తరువాయి

రామ్ మాధవ్‌కు జాతీయ ఉపాధ్యక్ష పదవులు వరించాయి. విష్ణువ ర్ధన్ రెడ్డికి జాయింట్ కో-ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా జాతీయ టీమ్‌లో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది.కొత్త కార్యవర్గంలో కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, ఒడిశాకు చెందిన బైజయంత్ పాండా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రేఖా వర్మ, తారిఖ్ మన్సూర్ జాతీయ ఉపాధ్యక్షులుగా కొనసాగనున్నారు. ఉత్తరాఖండ్ మాజీ సీఎం తీరత్ సింగ్ రావత్, పంజాబ్‌కు చెందిన మన్‌ప్రీత్ సింగ్ బాదల్ సహా పలువురికి ఇదే బాధ్యతలు అప్పగించారు. 13 మంది జాతీయ ఉపాధ్యక్షుల్లో మహిళలకు గణనీయమైన ప్రాతినిధ్యం కల్పించారు.మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆమెకు లభించిన తొలి కీలక సంస్థాగత బాధ్యత ఇదే. వినోద్ తావ్‌డే, సునీల్ బన్సల్, బిప్లవ్ కుమార్ దేవ్ సహా పలువురు ప్రధాన కార్యదర్శులుగా కొనసాగనున్నారు. వసుంధర రాజే, స్మృతి ఇరానీ మళ్లీ కీలక సంస్థాగత పదవుల్లోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.బీఎల్ సంతోష్

జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత)గా కొనసాగనున్నారు. శివప్రకాశ్, సౌదాన్ సింగ్ సంయుక్త ప్రధాన కార్యదర్శులు (సంస్థాగత)గా బాధ్యతలు చేపట్టనున్నారు. పీయూష్ గోయల్‌కు జాతీయ కోశాధికారి పదవి ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాల సమన్వయకర్తగా సంబిత్ పాత్రను నియమించారు. పార్టీ మీడియా వ్యవహారాలను అనిల్ బలూనీ చూసుకోనున్నారు.తెలంగాణకు మాత్రం ఈసారి జాతీయ కార్యవర్గంలో ప్రాతినిధ్యం దక్కలేదు. గతంలో డీకే అరుణ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగారు. ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా లక్ష్మణ్ బాధ్యతలు నిర్వహించారు. కొత్త టీమ్‌లో ఇద్దరికీ చోటు దక్కలేదు. తెలంగాణలో పార్టీని మరింత విస్తరించడమే తదుపరి లక్ష్యమని బీజేపీ చెబుతున్న సమయంలో.. జాతీయ స్థాయి పదవుల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం లేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

## డిగ్రీ పూర్తి కాగానే క్రికెటర్ శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం

- మొదటి పేజి తరువాయి

సోమవారం ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో మెగా డీఎస్సీ, స్పోర్ట్స్ కోటాపై జరిగిన చర్చలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమని, వారికి టెస్టులు పెట్టాల్సిన అవసరం లేదని, వారి ప్రతిభే కొలమానమని లోకేశ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో క్రీడలను, క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నది మా ప్రభుత్వ నిర్ణయం. యువత క్రీడలను ఒక ప్రొఫెషన్‌గా తీసుకోవాలి, రిటైర్ అయ్యాక వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ప్రధాని చెబుతున్నారు. కేంద్రం తీసుకొచ్చిన అద్భుతమైన క్రీడా పాలసీని స్వీకరించి, రాష్ట్రంలో మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నాం" అని వివరించారు.గతంలో తమ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా నిలిచిన తీరును లోకేశ్ గుర్తుచేశారు. "బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చింది మా ప్రజా ప్రభుత్వమే. త్వరలోనే ఆమె కన్ఫర్డ్ ఐఏఎస్ అధికారి కాబోతున్నారు. ఆమెకు భూమి కూడా కేటాయించాం. అదే విధంగా, ఉత్తరాంధ్ర బిడ్డ, ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఒలింపిక్ ఆశాకిరణం జ్యోతి యర్రాజి విషయంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేశారు. ఇప్పుడు శ్రీ చరణికి కూడా అదే విధంగా భరోసా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు.

### స్పోర్ట్స్ కోటాపై ఆరోపణలు నిరాధారం

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఈ నియామకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు. "కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రంలో గతంలో ఉన్న 29 క్రీడాంశాలను 65కి పెంచాం. వాటిలో కూడా ప్రయారిటీ-1, ప్రయారిటీ-2గా విభజించి, మొదట ప్రయారిటీ-1 అభ్యర్థులనే భర్తీ చేశాం. స్పోర్ట్స్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను 'శాప్' (ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ) ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు వివిధ దశల్లో కఠినంగా నిర్వహించాం. మొత్తం ప్రక్రియ పూర్తయి, అభ్యర్థులు శిక్షణ కూడా తీసుకుని ఏడాది గడిచాక ఇప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం" అని లోకేశ్ అన్నారు."ఏదో కూన రవికుమార్, ఎంపీ భరత్ వంటి వారు లేదా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో ఉన్న నాయకులు సర్టిఫికెట్లు ఇచ్చేశారని, వాటిని ఆమోదించారని నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. వాటికి ఆధారాలు ఉంటే బయటపెట్టాలి. శాప్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కోటా భర్తీని ఎంతో పకడ్బందీగా పూర్తి చేశాం" అని ఆయన సభకు వివరించారు. క్రీడాకారుల భవిష్యత్తుపై ఉన్న అపోహలను తొలగించి, వారికి అన్ని విధాలా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు.

## నాగబాబుకు కీలక పదవి..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుం ది. జనసేన ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబుకు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా నాగబాబును నియమిస్తూ, ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.

రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విశేషంగా పెంచడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, అడవుల విస్తరణే లక్ష్యంగా పనిచేసే ఈ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీకి నాగబాబు నేతృత్వం వహించనున్నారు. ఆయన సారథ్యంలో ఈ కమిటీ రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటిస్తూ పర్యావరణ పెంపొందింపు కార్యక్రమాలు, మొక్కలు నాటే భారీ ప్రాజెక్టుల పరిశీలన, పర్యవేక్షణను మరింత వేగవంతం చేయనుంది. పర్యావరణ పరిరక్షణకు మేలు చేకూరేలా కీలక కార్యక్రమాలను రూపొందించడంలో నాగబాబు నేతృత్వంలోని ఈ కమిటీ అత్యంత కీలక పాత్ర పోషించనుంది.

## మా నడిమిట్లకొస్తే ఒమన్‌పై బాంబేస్తాం

- మొదటి పేజి తరువాయి

కోసం ఇరాన్, ఒమన్‌ల మధ్య జరుగుతున్న చర్చల గురించి మీడియా అడిగిన సందర్భంలో ట్రంప్ ఈ కీలక హెచ్చరిక చేయడం గమనార్హం.

## నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం

- మొదటి పేజి తరువాయి

స్థాయిలో ధ్వజమెత్తింది. దీనిపై సభలో సమగ్ర చర్చ జరగాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు, స్పోర్ట్స్ కోటా కేటాయింపుల్లో అవకతవకల్లో నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరియైన మార్గమని ఆయన స్పష్టం చేశారు.శాసనమండలిలో వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించడంతో సభలో ఒక్కసారిగా కలకలం రేగింది. కూటమి ప్రభుత్వం 'మెగా డీఎస్సీ' పేరుతో నిరుద్యోగులను 'దగా డీఎస్సీ'గా మోసం చేసిందని విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. పరీక్షలు రాయని వారికి కూడా ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని, ఉద్యోగాల బేరసారాలకు సంబంధించిన ఆడియో టేపులు బయటకు వచ్చినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక మర్మమేంటని బొత్స ప్రశ్నించారు. ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం చర్చ నుంచి పారిపోతోందని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాలపై అధికార పక్షం చేస్తున్న ఆరోపణలనూ ప్రస్తావించారు. నిజంగా గ్రూప్-1లో అక్రమాలు జరిగాయని భావిస్తే, దానితో పాటు ప్రస్తుత డీఎస్సీ ప్రక్రియపై కూడా ఒకేసారి సీబీఐ విచారణ వేయాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నుంచి ఉద్యోగార్థులు ఎదురుచూస్తున్న తరుణంలో, మెరిట్ జాబితా నిర్వహణలో పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు.

# కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించిన పత్రిక విలేకరులు.



**గుమ్మలక్ష్మీపురంలో ఆగస్టు 17 పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బేతా కుమారస్వామి అకాల మరణాన్ని చింతిస్తూ జర్నలిస్టులు సోమవారం కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. కుమారస్వామి జర్నలిజంలో చేసిన సేవ ప్రజలు ఎప్పటికీ మరువలేరని, తోటి మీడియా మిత్రులు అన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మ శాంతించాలని కోరుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టులు, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.


# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# హిందీ బోధకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.....



- **బీఈడీ,టెట్ అర్హత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం.....**
- **మండల విద్యాశాఖ అధికారి కామిరెడ్డి వరహాల బాబు....**

**నాతవరం, పెన్ పవర్ (ఆగస్టు 17):** మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన హిందీ బోధకులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కామిరెడ్డి వరహాల బాబు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని డి.ఎర్రవరం, మన్యపురట్ల, తాండవ, నాతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో హిందీ సబ్జెక్టును బోధించేందుకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నాతవరం మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. బీఈడీ, టెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఎంఈఓ వరహాల బాబు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో సినిమా పాటలకు చిందులు.. ఉద్యోగులకు మెమోలు జారీ!


పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు

## స్వాతంత్ర్య వేడుకల్లో సినిమా పాటలకు చిందులా?

ఆర్.వి.నగర్ ఏపీఎఫ్‌డీసీలో వైరల్‌గా మారిన దృశ్యాలు.. అధికారుల తీరుపై విమర్శలు

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 15:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుని, మువ్వన్నెల జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకోవాల్సిన జాతీయ పర్వదినాన కొందరు ప్రభుత్వ సిబ్బంది వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్.వి.నగర్‌లోని ఏపీఎఫ్‌డీసీ (కాఫీ) కార్యాలయ ప్రాంగణంలో కొందరు అధికారులు, సిబ్బంది సినిమా పాటలకు నృత్యాలు చేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. అయితే ఆర్.వి.నగర్ ఏపీఎఫ్‌డీసీ కార్యాలయంలో మాత్రం అందుకు భిన్నంగా సినిమా పాటలకు అధికారులు, సిబ్బంది చిందులు వేస్తున్న దృశ్యాలు కనిపించడంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ పర్వదినం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు, సిబ్బంది ఇలా వ్యవహరించడం సమంజసం కాదని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. జాతీయ పండుగ ప్రాధాన్యతను విస్మరించేలా కనిపిస్తున్న ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించాలని వారు కోరుతున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ, దేశభక్తి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో ఇటువంటి వినోద కార్యక్రమాలు నిర్వహించడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ దృశ్యాలు ఏ సందర్భంలో చోటుచేసుకున్నాయి? జెండా వందనం కార్యక్రమం నిర్వహించారా? అధికారులు, సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా? అనే అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టి స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ పర్వదినం సందర్భంగా చోటుచేసుకున్న ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, నిబంధనల ఉల్లంఘన జరిగితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

epaper.penpower.in | 2026-08-16 | Page: 3
For more details, visit epaper.penpower.in




పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 17:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాక్షిగా ఏపీఎఫ్‌డీసీ ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో కొందరు ఉద్యోగులు ప్రదర్శించిన అత్యుత్సాహంపై ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. జాతీయ పండుగ రోజున కార్యాలయ ప్రాంగణంలో సినిమా పాటలకు ఉద్యోగులు చిందులు వేసిన ఘటనపై 'పెన్ పవర్'లో ప్రచురితమైన ప్రత్యేక కథనం అధికార యంత్రాంగంలో కదలిక తీసుకొచ్చింది. 'స్వాతంత్ర్య వేడుకల్లో సినిమా పాటలకు చిందులా?' అనే శీర్షికతో 'పెన్ పవర్'లో ప్రచురితమైన కథనంలో ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన తీరును వెలుగులోకి తీసుకురావడంతో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీనిపై స్పందించిన ఏపీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ సత్యంబాబు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడిన ఉద్యోగులపై చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన జాతీయ పండుగ రోజున ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల అధికారులు సీరియస్‌గా స్పందించారు. బాధ్యులైన ఉద్యోగుల నుంచి తక్షణమే వివరణ కోరుతూ మెమోలు జారీ చేశారు. ప్రభుత్వ విధుల్లో ఉన్న ఉద్యోగులు కార్యాలయ క్రమశిక్షణను పాటించాల్సిందేనని, ఇలాంటి నిర్లక్ష్య వైఖరిని ఉపేక్షించేది లేదని డీఎం సత్యంబాబు హెచ్చరించినట్లు తెలిసింది. 'పెన్ పవర్' కథనంపై స్పందించి అధికారులు చర్యలు చేపట్టడంతో స్థానికంగా 'పెన్ పవర్ ఎఫెక్ట్' చర్చనీయాంశంగా మారింది.

# విద్యార్థుల ప్రతిభకు ఎంఈఓ అభినందన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం మొండిగడ్డ గ్రామంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-1 ఎల్. రాంబాబు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, వారితో ముచ్చటించారు. వివిధ అంశాలపై విద్యార్థులను ప్రశ్నించగా వారు చక్కగా సమాధానాలు చెప్పడంతో ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు మంచి బోధన అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి పునాది వేయాలని ఎంఈఓ సూచించారు. విద్యార్థులు చక్కగా సమాధానాలు చెప్పేలా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అడపా లక్ష్మణ్, గబులంగి సత్తిబాబులను ఆయన అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ పొత్తూరు వీర వెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు చేతిబోరు ఏర్పాటు...



డి.యర్రవరం పాఠశాల విద్యార్థులకు చేతిబోరు ప్రారంభించి అంకితం చేసిన నాసా సంస్థ....

**నాతవరం, పెన్ పవర్ (ఆగస్టు 17):** నాతవరం మండలం డి.యర్రవరం గ్రామంలోని పాఠశాల విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన నాసా సంస్థ, విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో చేతిబోరును ఏర్పాటు చేసింది. సోమవారం నాసా సంస్థ, షీబా సంస్థల డైరెక్టర్లు రాజా కులపతి, మైక్ వైజర్ చేతిబోరును ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మైక్ వైజర్ మాట్లాడుతూ.. పిల్లలకు పోషకాహారంతో పాటు ఆరోగ్యకరమైన, లవణాలు కలిగిన నీటిని అందించడం ద్వారా వారు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యంగా చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేతిబోరు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాసా సంస్థ ప్రోగ్రాం మేనేజర్ తాటిపాక శ్రీను, వెంకటరత్నం, గ్రామ సర్పంచ్ సత్యవతి, పాఠశాల హెచ్ఎం రాజులమ్మ, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు పార్వతీపురం జిల్లా ఎమ్మెల్యేలు




**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 17 పెన్ పవర్.** ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజు అమరావతిలోని శాసనసభకు పార్వతీపురం జిల్లా ఎమ్మెల్యేలు విజయచంద్ర, జగదీశ్వరి, జయకృష్ణ హాజరయ్యారు. అరకు పార్లమెంట్ పరిధిలోని సహచర ఎమ్మెల్యేలతో కలిసి సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ మేరకు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోక జగదీశ్వరి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల సమస్యలను సభా వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, తెలిపారు.






# పాత ఆరిలోవలో శ్రీ యశోద బాలగోపాల యూత్ నూతన కమిటి

**శ్రీకృష్ణ జన్మాష్టమి పోస్టర్ ఆవిష్కరించిన కమిటీ సభ్యులు**

**విశాఖ తూర్పు, పెన్ పవర్, ఆగస్టు 17:** పాత ఆరిలోవ గ్రామంలోని శ్రీ యశోద బాలగోపాల యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులు కొయ్యి సాయి చరణ్, ఉపాధ్యక్షులు కొల్లి చక్రి, కార్యదర్శి,చొప్ప మదన్, జాయింట్ కార్యదర్శి ఒమ్మి అఖిల్, కోశాధికారి ఉప్పిలి గోవర్ధన్,జాయింట్ కోశాధికారిగమీ కొల్లి ఆకాష్ ఎన్నికయ్యారు.

హెడ్ కమిటీ సభ్యునిగా కొల్లి వెంకట సాయి గౌరీ, ఆర్గనైజర్లుగా ముగడ ప్రశాంత్,కొల్లి జయంత్, ప్రధాన సలహాదారులుగా ఒమ్మి వెంకటకృష్ణతో పాటు కమిటి సభ్యులను కూడా ఎంపిక చేశారు.

అనంతరం నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే కార్యక్రమంలో ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కృష్ణాష్టమి వేడుకల వివరాలు తెలియజేశారు

-సెప్టెంబర్ 4: శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట-సెప్టెంబర్ 5: మహా అన్న సమారాధన - సెప్టెంబర్ 6 శ్రీకృష్ణుని ఉట్ల కొట్టే కార్యక్రమంతో వేడుకల ముగింపు. గ్రామ పెద్దల సహకారం, సలహాలతో ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని కమిటి సభ్యులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



## అల్లూరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా అరిమెల రాజు.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 17.** అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా అరిమెల రాజును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా అరిమెల రాజు మాట్లాడుతూ స్వర్గీయ లోకుల గాంధీ శిష్యులలో ఒకడినైనా నన్ను పార్టీ గుర్తించి జిల్లా బాధ్యతలను అప్పగించడంతో లోకుల గాంధీ గారి విశిష్టత బహిర్గతం అవుతుందన్నారు. గాంధీ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామన్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభ్యున్నతికి ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇన్చార్జి పుట్టా గంగయ్య కు, జిల్లా అధ్యక్షులు మతం శాంతి కుమారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రాజును పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభినందించారు.

## గడప గడప కు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పై సర్వే



**గాజువాక :పెన్ పవర్ ,ఆగస్టు 17** జీవీఎంసీ 66వ వార్డులో అన్ని బూతుల్లో డోర్ టు డోర్ కార్యక్రమం సంక్షేమలపై రెండేళ్ల పరిపాలనపై ప్రజల నుండి మంచి స్పందన, భవిష్యత్తు కార్య చరణ పై ఎన్నో సలహాలతో జరుగుతున్న ఈ సర్వేలో సహకరిస్తున్న వార్డు మహిళాల కు టిడిపి శ్రేణులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . భవిష్యత్తులో గొడ్డలి పార్టీ దుర్మార్గ ప్రభుత్వాన్ని దరిదాపులకి రానివ్వకుండా పరిపాలించే బాధ్యత నారా చంద్రబాబునాయుడు , టీడీపీ అధ్యక్షుడు , శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పై ఉందని , కూటమి, ప్రభుత్వంలోనే అభివృద్ధి, రక్షణ,సంక్షేమం,అన్ని సమపాలుగా ప్రశాంతంగా ఉందని , గడపగడపకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నామని వార్డ్ లో అందరూ ప్రభుత్వ తీరు పై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పార్టీ శ్రేణులు వాఖ్యనించాయి . కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు, సీనియర్ నాయకులు లక్ష్మణరావు, యువ నాయకుడు రతన్ కాంత్ , మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ భాషా, బూత్ కన్వీనర్లు బుజ్జి, లక్ష్మణ్ మహిళా నాయకురాలు వెంకట పద్మ తదితరులు పాలుగొన్నారు .

## కొయ్యూరులో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 17:** ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొయ్యూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి జిల్లా చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధి కొయ్యూరు మండల ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయులు యూనియన్ 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. సింగవరం ఎలిమెంటరీ పాఠశాల చిన్నారులకు నోట్ పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. అలాగే నిరంతరం ప్రజాసేవకే అంకితమవుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్న కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు, మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ లను సాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా కొయ్యూరు మండల పర్యటనకు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రప్రదమంగా విచ్చేసిన చింతపల్లి డి.ఎస్.పి సిహెచ్ తిరుపతిరావును సాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయులు ఇటు ప్రజలకు అధికారులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిరంతరం అనేక సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో అనేక యూనియన్లు ఉన్న పాత్రికేయుల పక్షాన అండదండగా నిలిచేది ఒక్క ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని కొనియాడారు. కేవలం ఐదుగురు వ్యక్తులతో ప్రారంభమైన యూనియన్ నేడు వేలాదిమంది సభ్యులతో ఒక పెద్ద యూనియన్ గా అవతరించి 70 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి, చింతపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి పద్మరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం దొరబాబు, సీనియర్ పాత్రికేయులు కే సత్యనారాయణ, డి కనకరాజు, టీ లవకుశ, పి సత్యనారాయణ, జె సురేష్ రెడ్డి, వరసూర్య, బాబ్జి, ఎన్.సత్తిబాబు తదితర పలువురు పాల్గొన్నారు.


# పట్టణ వాసులకూ పోస్టల్ 'గ్రామీణ' బీమా

- అర్హత నిబంధనలు సడలించిన కేంద్ర ప్రభుత్వం
- 19 నుంచి 'జయహో బీమా సంకల్ప్ 3.0' మెగా డ్రైవ్
- వివరాలు వెల్లడించిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ దివాకర్ మూర్తి

**చింతపల్లి పెన్ పవర్ఆగస్టు 17.** సామాన్యులకు తక్కువ ప్రీమియంతో మెరుగైన ఆర్థిక భద్రత కల్పించే 'రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్' (ఆర్‌పీఎల్ఐ) పథకం ఇకపై పట్టణ వాసులకూ అందుబాటులోకి రానుంది. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అర్హతలను మరింత సరళతరం చేస్తూ నిర్ణయం తీసుకుందని నర్సీపట్నం సౌత్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ బి.దివాకర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సరికొత్త మార్గదర్శకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు డివిజన్ పరిధిలో 'జయహో బీమా సంకల్ప్ 3.0' పేరుతో ప్రత్యేక మెగా డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో ఈ గ్రామీణ తపాలా జీవిత బీమా పొందాలంటే కచ్చితంగా గ్రామీణ ప్రాంతంలో శాశ్వత నివాసం ఉండి తీరాలనే నిబంధన ఉండేది. దానికి స్వస్తి పలుకుతూ, పోస్టాఫీసులో గానీ, దేశంలోని మరేదైనా షెడ్యూల్డ్ బ్యాంకులో గానీ కనీసం ఒక 'యాక్టివ్ సేవింగ్స్ ఖాతా' ఉన్న ప్రతి ఒక్కరూ ఈ బీమాకు అర్హులేనని ఇటీవలే కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఉపాధి, చదువుల నిమిత్తం గ్రామాల నుంచి పట్టణాలకు వలస వెళ్లి, స్థానిక చిరునామా ధ్రువీకరణ పత్రాలు (ఆధార్, ఓటర్ ఐడీ తదితరాలు) లేక ఇబ్బంది పడే దినసరి కూలీలు, చిరు వ్యాపారులు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఈ నిర్ణయం ఒక వరంగా మారనుందని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. గరిష్ఠంగా పది లక్షల రూపాయల వరకు కవరేజ్ అందించే ఈ పథకంలో చేరేందుకు.. గత మూడు నెలల్లో అప్‌డేట్ చేసిన బ్యాంక్ పాస్ బుక్, ఏటీఎం మినీ స్టేట్మెంట్ లేదా మొబైల్ బ్యాంకింగ్ యాప్ స్క్రీన్ షాట్లలో ఏదో ఒక దానిని ప్రత్యామ్నాయ ఆధారంగా సమర్పిస్తే సరిపోతుందని, వయోపరిమితులు, వైద్య నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.శివ నాగరాజు పిలుపు మేరకు, రాష్ట్రంలో ప్రస్తుతం 8 శాతంగా ఉన్న తపాలా బీమా కవరేజీని ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 25 శాతానికి చేర్చడమే లక్ష్యంగా పోస్టల్ శాఖ అడుగులు వేస్తోందని దివాకర్ మూర్తి తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి 21 వరకు పోస్టల్ సిబ్బంది, పోస్ట్‌మెన్‌లు నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి ఈ నూతన సడలింపులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ప్రజలందరూ ఈ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకొని, తమ కుటుంబాలకు సురక్షితమైన ఆర్థిక భవిష్యత్తును అందించేందుకు సమీపంలోని బ్రాంచ్ లేదా సబ్ పోస్టాఫీసులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను సందర్శించిన డి.ఎస్.పి...!



**విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించిన డిఎస్పి సిహెచ్ తిరుపతిరావు.**

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 17:**
శాంతి భద్రతలకు అఘాతం కలిగించకుండా పోలీస్ శాఖ ఎల్లవేళలా పనిచేయాలని చింతపల్లి డి.ఎస్.పి సిహెచ్ తిరుపతిరావు అన్నారు.కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను సందర్శించిన చింతపల్లి డి.ఎస్.పి.
సోమవారం కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్లను సందర్శించి, స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, ధృవీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పరిపాలన, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం తదితర అంశాలపై సిబ్బందికి కీలక సూచనలు, సలహాలు ఆదేశాలు జారీ చేశారు.


**ఏపీఆర్ జెసి కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన :**

ఏపీటిడబ్ల్యూ ఆర్ జూనియర్ బాలుర కళాశాలను సందర్శించారు. కళాశాల విద్యార్థులకు వివిధ ముఖ్యమైన అంశాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు.
వ్యక్తిత్వ వికాసం అలాగే కెరీర్ గైడెన్స్
డ్రగ్స్ వినియోగం, దుష్ప్రభావాలు మరియు నివారణ
సైబర్ నేరాలు, డిజిటల్ భద్రత
మహిళలపై జరిగే నేరాలు, చట్టపరమైన అవగాహన
రోడ్డు భద్రతా నియమాలు, నిబంధనలు
వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా చింతపల్లి డి.ఎస్.పి సిహెచ్ తిరుపతిరావు విద్యార్థుల లను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులుచెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో విజయాలు సాధించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.
ఈ అవగాహనా కార్యక్రమం యువతలో వ్యక్తిత్వ వికాసంతో పాటు సామాజిక బాధ్యత, చట్టపరమైన అవగాహన మరియు భద్రతా చైతన్యాన్ని పెంపొందించే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప ఎస్సై శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమిషన్ గ్రీవెన్స్

**అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం పర్యటన**

**పరవాడ, పెన్ పవర్ ఆగస్టు 17 :** దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ ఆదేశాల మేరకు దళితుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు మండలాల్లో ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు.
ఈ విషయాన్ని అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డా. ములకలపల్లి రాజు (ఎం.డి. రాజు) తెలిపారు. ఆగస్టు 18న ఉదయం 10.30 గంటలకు కె.కోటపాడు తహసీల్దార్ కార్యాలయంలో, మధ్యాహ్నం 12 గంటలకు బుచ్చయ్యపేట తహసీల్దార్ కార్యాలయంలో దళితుల సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆగస్టు 19న చోడవరం ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
సామాజిక, కుల వివక్ష, భూ సంబంధిత సమస్యలు, గృహాలు, విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు, దళిత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై బాధితులు తమ ఫిర్యాదులను నేరుగా సమర్పించవచ్చని ఎం.డి. రాజు తెలిపారు. ప్రజలు అందించే ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ పరిధిలో అవసరమైన చర్యలు



తీసుకుంటామని చెప్పారు.
దళితులు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆధారాలతో నిర్ణీత తేదీల్లో సంబంధిత కార్యాలయాలకు హాజరై గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం.డి. రాజు కోరారు.

## రింతాడలో వాహన తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు!



- డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరి: ఎస్సై సురేష్
- మద్యం తాగి డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,ఆగస్టు 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ జాతీయ రహదారిపై గూడెం కొత్తవీధి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై ప్రయాణిస్తున్న ద్విచక్ర, ఇతర వాహనాలను తనిఖీ చేసి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు.వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని ఎస్సై సూచించారు. వాహన పత్రాల్లో యజమాని వివరాలు, చిరునామా తదితరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం వంటి నిబంధనల ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్సై సురేష్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వాహనదారులు అతివేగంగా వాహనాలు నడపకుండా రహదారి పరిస్థితులకు అనుగుణంగా ప్రయాణించాలని ఎస్సై సూచించారు. రహదారిపై నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు."వాహనం నడిపేటప్పుడు మీకు కుటుంబం ఉందనే విషయాన్ని గుర్తుంచుకోండి. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారు. కాబట్టి బాధ్యతాయుతంగా, నిబంధనలు పాటిస్తూ ప్రయాణించాలి" అని వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణ భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సై సురేష్ కోరారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనలపై తనిఖీలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## జనరల్ కోటలో ఇల్లు ఇస్తామని మోసం చేస్తున్న ప్రభుత్వం

- పిఎం జన్మన్ గృహాల బిల్లులు చెల్లించాలనీ డిమాండ్
- బిల్లులు అందక మొండి గోడలతో దర్శన మిస్తున్న గృహాలు.
- తక్షణమే రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్పందించి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి.
- ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏం ఏం శ్రీను, నరసయ్యలు డిమాండ్.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 17.** ఆదివాసి గిరిజనులకు జనరల్ కోటలో ఇల్లులు మంజూరు చేస్తామని ప్రజలకు ప్రభుత్వం మోసం చేస్తుందని, గతంలో మంజూరైన పీఎం జన్మన్ హౌసింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం ముంచంగిపుట్టు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం ఎం శ్రీను, కొర్ర నరసయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనీ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ సమావేశం ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. జనరల్ కోటలో ఇల్లులు మంజూరు చేస్తామని చెప్పి సర్వే చేసి సంవత్సరం పూర్తి అవుతున్న ఒక్క ఇల్లు కూడా నేటికీ మంజూరు చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. అదేవిధంగా గతంలో పీఎం జన్మన్ గృహాలు మంజూరు చేసి రెండు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించక పోవడంతో మొండి గోడలతో దర్శన మిస్తుందన్నారు. ఓ పక్క గృహ నిర్మాణ సామాగ్రి సిమెంట్, స్టీల్, ఇటుక, ఇసుక ఇతర సామాగ్రి ధరలు రోజు రోజుకు పెరిగిపోతు ధరలు ఆకాశన అంటుతున్న ప్రభుత్వం ధరలు నియంత్రణలో విఫలం కావటంతో గృహ లబ్దిదారులు అప్పుల పాలవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అలాగే పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులకు పెరిగిన ధరలకు అనుగుణంగా 10 లక్షల చెల్లించాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు వి లైకోన్, జి నారాయణ, జి జీనబందు, కె శ్రీను, కె డోంబురు తదితరులు పాల్గొన్నారు.

## జూడాల సమ్మెపై ప్రభుత్వం అప్రమత్తం

- వైద్య సేవలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 17 :** జూనియర్ డాక్టర్ల సమ్మె నేపథ్యంలో రాష్ట్రంలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.
డీఎస్‌హెచ్‌లలో (జిల్లా బోధన ఆసుపత్రులు) పనిచేస్తున్న సీనియర్ రెసిడెంట్లు, డీఆర్‌పీలను రిలీవ్ చేసి సంబంధిత వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లకు రిపోర్టు చేయాలని వైద్యశాఖ డైరెక్టర్ ఆదేశించారు. అలాగే సెలవులో ఉన్న, అనధికారికంగా విధులకు హాజరుకాని వైద్య సిబ్బందిని వెంటనే విధుల్లోకి రప్పించాలని సూచించారు.
జూడాల సమ్మె కారణంగా సాధారణ ఆసుపత్రులపై అదనపు భారం పడకుండా అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.
సమ్మె పరిస్థితుల్లో వైద్య సేవల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తకుండా వైద్యాధికారులకు సాధారణ సెలవులు మంజూ రు చేయవద్దని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలి



## పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత పెంచాలి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 17 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న ఫిర్యా దులను నాణ్యతతో, పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్‌పై సమీక్ష నిర్వహించిన ఆయన.. ఫిర్యాదు పరిష్కారం అనంతరం సంబంధిత అధికారి ఫిర్యా దుదారుతో మాట్లాడారా లేదా అన్నది తప్పనిసరిగా నిర్ధారిం చాలని సూచించారు.సమావేశ మందిరం నుంచే పలువురు ఫిర్యాదుదారులకు కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి సమస్య పరిష్కార తీరును పరిశీలించారు. ఇళ్ల స్థలానికి సంబంధించి ఫిర్యాదు చేసిన మహిళతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, సమ స్యను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు.ఫిర్యాదుల పరిష్కారంలో ప్రీ ఆడిట్, పోస్ట్ ఆడిట్ ప్రక్రియలను పక్కాగా నిర్వహించాలని, పరిష్కారానికి సంబంధించిన ఎండార్స్‌మెంట్‌ను సక్రమంగా జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు మూల కారణాన్ని గుర్తించి, తాత్కాలిక పరిష్కారాలకు పరిమితం కాకుండా శాశ్వతమైన, నాణ్యమైన పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు.

కార్యాలయాలకు సాధారణ రోజుల్లో నేరుగా వచ్చే వినతుల ను సైతం పిజిఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని, తద్వా రా పారదర్శకతకు లోటు లేకుండా చూడాలని సూచించారు. ఫిర్యాదులు రీ–ఓపెన్ కాకుండా తొలి దశలోనే నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. భీమిలి తహసీల్దార్ పరిధిలో ఎండార్స్‌మెంట్ సక్రమంగా రూపొందించినప్పటికీ, సంబంధిత వ్యక్తికి అందించడంలో జరిగిన జాప్యాన్ని నివారించాలని ఆదేశించారు.మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల పరిధిలో అధికంగా రీ–ఓపెన్ అవుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సేవాపరమైన అంశాలపై వచ్చే ఫిర్యాదులను ప్రత్యేకంగా నమోదు చేసి పర్యవేక్షించాలన్నా రు. ప్రభుత్వ స్థాయిలో పిజిఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యత ఉన్నందున అధికారులు కూడా అదే స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.టిడ్కో గృహాల్లో వికలాంగురాలికి రెండో అంతస్తులో ఇల్లు కేటాయించిన అంశాన్ని పరిశీలించిన కలెక్టర్.. ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న ఇతర లబ్ధిదా రులు ఎవరైనా ఉన్నారా అనే కోణంలో సమగ్ర వివరాలు సేకరించాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పరిశీలన అనంతరం వీలైనంత వరకు కింది అంతస్తుల్లో ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గతంతో పోలిస్తే పిజిఆర్ఎస్ నిర్వహణలో సత్ఫలితాలు సాధించినప్పటికీ, మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో ప్రభుత్వ సేవలపై సానుకూ ల అభిప్రాయం మరింత పెరిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. క్లిష్టమైన సమస్యలపై అధికారులు తప్పనిస రిగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలిం చాలని ఆదేశించారు.వైద్య సేవలపై వచ్చే ఫిర్యాదులను ప్రత్యేకంగా విశ్లేషించి, వైద్య సిబ్బంది, అధికారులు బాధ్యత తో పనిచేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో సేవలు సజావుగా, సంతృప్తికరంగా అందేలా చూడాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ర్యాంకింగ్స్‌లో అన్ని విభాగాలు ప్రథమ స్థానంలో నిలిచేలా పనితీరు మెరుగుపరుచుకోవాలని, కనీసం టాప్– 5లో ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగాధికారి తమ పరిధిలోని పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పునఃపరిశీలించి, లోపాలను సరిదిద్దుకోవాలని ఆదేశించారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు 17:**రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు సోమవారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు ఆధ్వర్యంలో అధికారులు పోలింగ్ కేంద్రాల వివరాలను సేకరించారు.జర్రెల గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, మొండిగడ్డలో గతంలో పోలింగ్ నిర్వహించిన కేంద్రాలను అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలు సేకరించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో రమణబాబు తెలిపారు. కార్యక్రమంలో గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, జర్రెల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింహాచలం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం కరువై.. పీజీఆర్ఎస్‌కు ప్రజల స్పందన కరువు!

**కేవలం 9 అర్జీలతో ముగింపు.. కార్యక్రమం ఉందనే విషయం తమకు తెలియదంటున్న గ్రామస్తులు**




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 17**: ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం, ఎంపీడీవో ప్రత్యేక అధికారిగా ఉన్న మొండిగడ్డ గ్రామంలోనే సోమవారం నామమాత్రంగా సాగడం చర్చనీయాంశంగా మారింది. మండలంలోని వివిధ శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, గ్రామస్థాయిలో సరైన ప్రచారం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో ప్రజల స్పందన కనిపించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి కేవలం 9 అర్జీలు మాత్రమే అందడం గమనార్హం. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమంపై ముందస్తుగా విస్తృత ప్రచారం నిర్వహించి, సమస్యలున్న ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా చూడాల్సిన స్థానిక యంత్రాంగం ఆ దిశగా తగిన చర్యలు తీసుకోలేదని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.కార్యక్రమంపై పలువురు గ్రామస్థులను ప్రశ్నించగా, తమ గ్రామంలో పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్న విషయం తమకు తెలియదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముందస్తుగా సమాచారం అందించి ఉంటే తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండేదని వారు పేర్కొంటున్నారు.మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది కార్యక్రమానికి హాజరై ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపించినప్పటికీ, గ్రామస్థాయిలో సమాచారం సక్రమంగా చేరకపోవడంతో కార్యక్రమం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయిందని ప్రజలు వాపోతున్నారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, పంచాయతీకి సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో పీజీఆర్ఎస్ కార్యక్రమంపై సమాచారం పంపినట్లు తెలిపారు. అయితే గ్రామంలోని ప్రతి ఒక్కరికీ సమాచారం చేరాలంటే కేవలం వాట్సాప్ గ్రూపులపై ఆధారపడకుండా, దండోరా వేయడం, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యక్షంగా సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లి, వారి సమస్యలను అక్కడికక్కడే తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. అలాంటి కార్యక్రమం ఎంపీడీవో ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామంలోనే ప్రజలకు పూర్తిస్థాయిలో చేరకపోవడం అధికారుల దృష్టికి వెళ్లాల్సిన అంశమని పలువురు అంటున్నారు. పీజీఆర్ఎస్ కేవలం అధికారులు హాజరై కార్యక్రమం నిర్వహించామనే రికార్డులకు పరిమితం కాకుండా, నిజంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కరించే వేదికగా మారాలని వారు కోరుతున్నారు.మొండిగడ్డలో పీజీఆర్ఎస్ కార్యక్రమంపై సరైన ప్రచారం లేకపోవడంతో ఆశించిన స్థాయిలో ప్రజలు హాజరు కాలేకపోయారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. కాబట్టి ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి, మొండిగడ్డ గ్రామంలో మరోసారి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి, ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రజలకే చేరకపోతే ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందన్న ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందించి, భవిష్యత్తులో పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం పెరిగేలా తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు, ఎస్సై సురేష్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్ బాబు ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి జాతీయ రహదారిపై ప్రమాదం.. తప్పిన పెను ముప్పు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగష్టు17:**మండలంలోని రంపుల గ్రామ సమీపంలోని డోకులూరు జంక్షన్ వద్ద ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజమండ్రి నుంచి జి.మాడుగుల వైపు వెళ్తున్న ఐషర్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డుపక్కన బోల్తా పడింది. అయితే డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది.స్థానికుల సమాచారం మేరకు.. ఎన్ఆర్ఈజీఎస్‌కు సంబంధించిన సిల్వర్ మొక్కల లోడుతో వాహనం రాజమండ్రి నుంచి జి.మాడుగుల వైపు బయలుదేరింది. ఆదివారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో డోకులూరు జంక్షన్ వద్దకు చేరుకోగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో వాహనం అదుపుతప్పి రహదారి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న డ్రైవర్, క్లీనర్ ఎటువంటి తీవ్ర గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎవరికి తీవ్ర గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి నిద్రమత్తే కారణమా, మరేదైనా కారణం ఉందా అన్నది తెలియాల్సి ఉంది.

# గోడకూలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మరణించడం బాధాకరం.




**గుమ్మలక్ష్మీపురం ఆగస్ట్ 17 పెన్ పవర్.**గోడ కూలి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మరణించడం బాధాకరం.గిరిజన సంక్షేమ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి.భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)డిమాండ్,సాలూరు ప్రభుత్వ పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మరణం పై బాధ్యత వహిస్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజీనామా చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ గుమ్మలక్ష్మీపురం మండల కార్యదర్శి ఏ.గంగారావు డిమాండ్ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో,ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయో ఈరోజు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సొంత నియోజకవర్గం కేంద్రం అయినటువంటి సాలూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సంఘటనే ప్రత్యక్ష సాక్ష్యం.ప్రభుత్వ పాఠశాల సాలూరులో పదో తరగతిచదువుతున్న అరుణ్ తేజ్ అని విద్యార్థి మరణించడం బాధాకరమని,విద్యార్థులు సరైన వసతులు లేక,వైద్య సౌకర్యం అందక,పిట్టల్లా రాలిపోతుంటే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పట్టినట్టు ఉండటం సిగ్గుచేటు అని తక్షణమే మరణించిన విద్యార్థి కుటుంబానికి50లక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని,గిరిజన విద్యార్థుల మరణాలపై,ఆశ్రమం పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంపై బాధ్యత వహిస్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తక్షణమే రాజీనామా చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏం.జయసింహ,ఉపాధ్యక్షులు సందీప్,మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షం స్వరంలేని సమావేశం - ప్రజాస్వామ్య స్ఫూర్తికి బలహీనం

- **అసెంబ్లీలో ఏకపక్ష చర్చలు పరిమితం కాకూడదు.**
- **కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 17.**ప్రతిపక్షం లేని అసెంబ్లీ సమావేశం ప్రజాస్వామ్య స్ఫూర్తికి బలహీనమనీ, ప్రజల గొంతు ప్రజల స్వరం లేకుంటే ప్రజాస్వామ్యానికి విలువలేని సభగా మారుతుందని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం అన్నారు. సోమవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటన ఇలా ఉన్నాయి.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడం, తప్పులను ఎత్తిచూపడం, ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ప్రతిపక్షం ప్రధాన బాధ్యత. అలాంటి ప్రతిపక్ష స్వరం లేకుండా జరిగే సమావేశాలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలహీనపరుస్తాయి. ప్రజాధనంతో నిర్వహించే అసెంబ్లీ సమావేశాలు కేవలం ఏకపక్ష చర్చలకు పరిమితం కాకుండా, ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక చర్చకు వేదికగా ఉండాలి. ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిజంగా చర్చించాలనుకుంటే, ప్రశ్నించే గొంతులకు కూడా సముచిత స్థానం కల్పించి, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**గిరిజనుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రధాన డిమాండ్లు**

ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు జివో నెంబర్ 3ను వెంటనే పునరుద్ధరణ, గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు మరియు గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఇది అత్యంత కీలకమైన అంశం. గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల భూములను రక్షించేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి. గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా శాశ్వత రక్షణ కల్పించేందుకు అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం గిరిజనేతరులు 1/70 చట్టాన్ని రద్దు చేయాలని కోర్టులో వేసిన కేసుపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి. ప్రభుత్వం తరపున రీకౌంటర్ పిటిషన్ దాఖలు చేసి, సీనియర్ న్యాయవాదులతో బలంగా వాదించే బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించాలి. గిరిజనుల భూములు, ఉద్యోగాలు, హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవం పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత. గిరిజనుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై ఇక ఆలస్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే నిర్ణయాలు తీసుకోవాలి. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని, హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో తన పోరాటాన్ని కొనసాగిస్తుందనీ పేర్కొన్నారు.



# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్ పర్సన్ గా ఎమ్మెల్సీ నాగబాబు నియామకంపై హర్షం

- శుభాకాంక్షలు తెలిపిన ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమార్.
- క్యాబినెట్ హోదా కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 17.** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రరావు(నాగబాబు) నియమితులైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ముంచంగిపుట్టు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2047 నాటికి 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్‌లో అటవీ పరిరక్షణ, పచ్చదనం పెంపు కలిపి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతానికి పెంచడం ఏపీ గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని 2047 నాటికి సాధించే దిశగా ఏపీ గ్రీన్ పని చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఏపీ గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు జిల్లా స్థాయిలో పాలక మండలిలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఏపీ గ్రీన్ లక్ష్యాలు, కార్యక్రమాల అమలులో వివిధ శాఖలు, జిల్లాస్థాయి సంస్థల మధ్య సమన్వయం సాధించడం, కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, వాటి పురోగతిని పర్యవేక్షించడం వంటి కీలక బాధ్యతలను ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగబాబు నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే పచ్చదనం పెంపు, పునర్వనీకరణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు జిల్లాస్థాయి వ్యవస్థలను అనుసంధానిస్తూ సమర్థవంతమైన అమలు వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ నియామకం కీలకంగా నిలవనుంది. ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్ పర్సన్ గా క్యాబినెట్ హోదా కలిగిన ఎమ్మెల్సీ నాగబాబు నాయకత్వంలో ఏపీ గ్రీన్ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతాయని, పచ్చని ఆంధ్రప్రదేశ్, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని ఆశాభావం కూటమి భాగస్వామ్య పార్టీల నుండి వ్యక్తమవుతోంది. నాగబాబు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్ పర్సన్ గా నియామకం పట్ల జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# తలుపులమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ.92.81 లక్షలు

- 38 రోజులకు హుండీల ద్వారా భారీ ఆదాయం
- నగదు, నాణేల రూపంలో రూ.92,81,856 సమర్పణ





**పెన్ పవర్ ప్రతినిధి(లోవ) ఆగస్టు 17:** కాకినాడ జిల్లా తుని మండలం లోవ గ్రామంలోని శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 38 రోజుల పాటు భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ. 92,81,856 ఆదాయం లభించినట్లు దేవస్థాన ఉపకమిషనర్, కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథ రాజు తెలిపారు.

హుండీలలో నగదు రూపంలో రూ. 87,32,592, నాణేల రూపంలో రూ. 5,49,264 లభించినట్లు అధికారులు వెల్లడించారు. భక్తుల నుంచి భారీగా కానుకలు సమకూరడంతో ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన పర్యవేక్షణలో నిర్వహించారు.

హుండీ లెక్కింపును పర్యవేక్షించేందుకు కాకినాడ జిల్లా దేవదాయ శాఖ అధికారి వి. వెంకటేశ్వరరావు, సామర్లకోట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి బి.వి.ఆర్. చౌదరి, సంపర గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి వి. సత్తిబాబు, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ పి. భాస్కర సత్యనారాయణతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరయ్యారు.

హుండీల లెక్కింపు కార్యక్రమంలో శ్రీవారి సేవకులు, బ్యాంకు సిబ్బంది, నాయి బ్రాహ్మణులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు అమ్మవారిపై ఉంచిన విశ్వాసానికి ప్రతీకగా భారీగా కానుకలు సమకూరాయని ఆలయ అధికారులు

# నాయకంపల్లి జడ్పీ పాఠశాలలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టు

- అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు, 17** గండేపల్లి మండలం నాయకంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కే.హెచ్. నాయక్ తెలిపారు.

ఈ పోస్టు స్కూల్ అసిస్టెంట్--ఇంగ్లీష్ విభాగానికి సంబంధించినదని ఆయన పేర్కొన్నారు. అర్హత ప్రమాణాలు కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 21-08-2026 అని తెలిపారు. దరఖాస్తు ఫారాలు గండేపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను గండేపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మాత్రమే సమర్పించాలని స్పష్టం చేశారు. చివరి తేదీ అనంతరం దరఖాస్తులు స్వీకరించబడవని, ఆసక్తి గల అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కే.హెచ్. నాయక్ కోరారు.

# మత్స్యకారుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం




## మత్స్యకారులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి: వాసుపల్లి జానకిరామ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 17 :** మత్స్యకారుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని జాతీయ మత్స్యకార సంఘం గౌరవ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ తెలిపారు. మత్స్యకారుల సమస్యలపై విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో ఆయన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో మత్స్యకారుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, రాజకీయ ప్రాతినిధ్యం, సముద్రం--తీర ప్రాంతాలపై సంప్రదాయ హక్కులు తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్సలర్ డాక్టర్ చోడిపిల్లి సుదాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రొఫెసర్ చెంబూరి వెంకటరావు, అలకనంద రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ వాసుపల్లి నాగరాజు, ఫిష్‌కాన్ కోఆర్డినేటర్ అర్జిల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్రంలోని మత్స్యకారులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపడం లేదని వాసుపల్లి జానకిరామ్ విమర్శించారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, ఆధునీకరణ, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

రాష్ట్రంలో సుమారు 280 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఉన్నప్ప టికీ అనేక ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపో వడం ఆందోళనకరమన్నారు. మత్స్య ఉత్పత్తుల ఎగుమతు ల ద్వారా వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం సమకూ రుతున్నప్పటికీ, ఆ రంగంపై ఆధారపడిన మత్స్యకార కుటుం బాలకు తగిన ఆర్థిక భరోసా లభించడం లేదని పేర్కొన్నారు.

మత్స్యకారుల నిధులు వారికే చేరాలి

ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన కింద మత్స్యకారుల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల కోసం కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే సహించబోమని, హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బీమా, పడవల రక్షణకు చర్యలు

సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రతతో పాటు వారి జీవనాధారమైన ఫిషింగ్ బోట్లకు రక్షణ కల్పించాలని సదస్సు కోరింది. మత్స్యకారుల బీమా, ఫిషింగ్ బోట్ ఇన్సూరెన్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మత్స్యకారులు మృతి చెందినప్పుడు వారి కుటుంబాలకు బీమా, పరిహారం, సంక్షేమ సహాయం సకాలంలో అందేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

యువతకు ప్రత్యేక సబ్సిడీ పథకాలు

మత్స్యకార యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీ ఆధారిత పథకాలను అమలు చేయాలని వాసుపల్లి జానకిరామ్ కోరారు. చేపల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు, కోల్డ్ స్టోరేజీ, రవాణా, మార్కె టింగ్ వంటి రంగాల్లోకి యువతను ప్రోత్సహించేందుకు తక్కు వ వడ్డీ రుణాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించాల ని సూచించారు.

శాసనసభలో 15 సీట్లు కేటాయించాలి

మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని సదస్సు తీర్మానించింది. స్థానిక సంస్థల నుంచి శాసనసభ వరకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు ప్రాధాన్యం ఇవ్వా లని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మత్స్యకారుల ప్రాతినిధ్యం కోసం సుమారు 15 స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం నగర మేయర్ పదవిని మత్స్యకారులకు కేటాయించాలని కూడా కోరారు.

సముద్రం, తీర ప్రాంతాలపై ప్రత్యేక చట్టం

తరతరాలుగా సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకా రుల సంప్రదాయ హక్కులను పరిరక్షించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని జాతీయ మత్స్యకార సంఘం డిమాండ్ చేసింది. గిరిజనుల భూముల హక్కుల పరిరక్షణకు ఉన్న ప్రత్యేక నిబంధనల తరహాలో మత్స్యకారుల హక్కులకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని వాసుపల్లి జానకిరామ్ కోరారు.

ఈ అంశంపై ప్రత్యేక డ్రాఫ్ట్ నిబంధనలను రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు అందజే స్తామని తెలిపారు.

23 జిల్లాల్లో సంఘం బలోపేతం

జాతీయ మత్స్యకార సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసేందుకు 23 జిల్లాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు వాసుపల్లి జానకిరామ్ ప్రకటించారు. జిల్లా, నియోజకవర్గ, మండల, పంచాయతీ స్థాయిల్లో సంఘ నిర్మాణాన్ని విస్తరించి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడతామ ని తెలిపారు. అనంతరం విజయవాడలో రాష్ట్రస్థాయి సమా వేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు.

పలువురికి బాధ్యతల

సంఘాన్ని బలోపేతం చేసే క్రమంలో చీూఖీ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు పలువురికి బాధ్యతలు అప్పగించారు. కాసరపు వెంకటేశ్వరరావు (వాసు)ను విశాఖ దక్షిణ నియోజక వర్గ అధ్యక్షుడిగా, చింతపల్లి వెంకట రమణను విశాఖ పశ్చి మ నియోజకవర్గ అధ్యక్షుడిగా, వాసుపల్లి అనిల్ కుమార్‌ను భీమునిపట్నం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించారు. మైలిపిల్లి నాగరాజు, ముత్తు సునీల్ కుమార్, వాసుపల్లి శరత్ చంద్రలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు పేర్ల నూకరాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ఎరిపిల్లి అప్పలరాజు, విజయనగరం జిల్లా అధ్యక్షుడు మైలిపిల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మత్స్యకారులు, యువత, మహిళలు, మేధావులు, సంఘాల ప్రతినిధులు హాజరై తమ సమస్యలు, హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

మత్స్యకారుల రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక భరోసా, సము ద్రంపై హక్కులు, బీమా, ఫిషింగ్ బోట్ ఇన్సూరెన్స్, యువతకు ఉపాధి, సంక్షేమ నిధుల్లో పారదర్శకత కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని వాసుపల్లి జానకిరామ్ స్పష్టం చేశారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 17:** జగ్గంపేటలో ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు అడపా వెంకట్రావు జెండా ఆవిష్కరించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి తహసిల్దార్ ఆఫీస్ వరకు కాలి నడకన ర్యాలీ నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జెండా రెపరెపలతో,ఏపీయూడబ్ల్యూజే జిందాబాద్, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు మారుమోగాయి. తహసిల్దార్ జెవిఆర్ రమేష్ కు తమ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందించారు. దశాబ్దాల కాలంగా విలేకరులకు ఇళ్ల స్థలాల పంపిణీ, రిటైర్ అయిన విలేకరులకు పెన్షన్,హెల్త్ స్కీమ్ అమలు, ప్రమాద బీమా సౌకర్యం, విలేకరులపై భౌతిక దాడులు నియంత్రణ వంటి సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. గండేపల్లి మండలం జడ్.రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సిహెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే 70 వార్షికోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఏపీడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు కవి స్వాతి ప్రసాద్ ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 70 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమానికి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. సమర్థవంతమైన నాయకత్వం జర్నలిస్టుల యూనియన్ పటిష్టంగా సాగుతుందన్నారు. అందరూ సమిష్టిగా ఉద్యమిస్తే ప్రభుత్వం ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెనుగాడి సూరిబాబు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి చిక్కాల మణికంఠ, నియోజకవర్గ కార్యదర్శి చింతల రాంబాబు, వెలిది వెంకటరత్నం, నేదూరి శ్రీధర్, రాయుడు సూర్య ప్రకాశ్రావు, కాపవరపు భాస్కరరావు, అలమండ శ్రీనివాసరావు, పాండురంగారావు, గండే నాని, సుంకర శ్రీనివాసరావు, వట్టూరి వీరబాబు, వల్లభ శెట్టి శ్రీనివాస్, ఎల్ శ్రీనివాస్, బొదిరెడ్డి దుర్గారావు, సాంబశివ, మధు, రిషి రామ్, రమ్య, అరుణ తదితర ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.

# రెజ్యూమ్ నుంచి ఇంటర్వ్యూ వరకు... విజయానికి ఇదే మార్గం!

## ఉద్యోగ మార్కెట్‌కు తగ్గట్టుగా యువత సిద్ధం కావాలి

## రెజ్యూమ్‌లో నైపుణ్యాలు.. ఇంటర్వ్యూలో ఆత్మవిశ్వాసం కీలకం

**గండేపల్లి, పెన్ పవర్(, సూరంపాలెం) ఆగస్టు 17:** మారుతున్న ఉద్యోగ మార్కెట్‌కు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుని, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని హ్యూమన్ పొటెన్షియల్ అసెసర్, మెంటర్ ఉ కోచ్ డా. అరుణ్ మణి సూచించారు. గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో 'రెజ్యూమ్ నుంచి ఇంటర్వ్యూ వరకు -- వృత్తి విజయానికి మీ మార్గం' అనే అంశంపై నిపుణుల ప్రసంగం నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. అరుణ్ మణి మాట్లాడుతూ.. రెజ్యూమ్ కేవలం అర్హతల జాబితా కాదని, ఉద్యోగ అవకాశాలకు ద్వారం తెరిచే వ్యూహాత్మక పత్రమని అన్నారు. ఉద్యోగ వివరణకు అనుగుణంగా రెజ్యూమ్‌ను రూపొందించాలని, సాధించిన ఫలితాలను స్పష్టంగా పేర్కొంటూ, సంబంధిత కీలక పదాలను సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు.

ఇంటర్వ్యూలో అభ్యర్థి కథనం చెప్పే నైపుణ్యం, నిజాయితీ, స్వీయ అవగాహన, ఆత్మవిశ్వాసం కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. వ్యక్తిగత బ్రాండ్ నిర్మాణంతో పాటు లింక్డ్ఇన్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఉద్యోగాన్వేషణలో వ్యవస్థాపక దృక్పథాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

నైపుణ్యాలతోనే భవిష్యత్తు అవకాశాలు



ఈ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. శ్రీనివాస్, డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎ. రమేష్, డీన్ (కెరీర్ డెవలప్‌మెంట్) డాక్టర్ సంజీవ్ రావు పాల్గొన్నారు. విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తు అవకాశాలను మెరుగుపరచడంలో ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

అనంతరం కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులను ఆదిత్య యూనివర్సిటీ యాజమాన్యం జ్ఞాపికలతో ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఏపీఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ జన్మదిన వేడుకలు....





- కత్తిపూడి మల్లిఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...
- పలు చోట్ల అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్....

**శంఖవరం, పన్ పవర్ ఆగష్టు 17:-** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు.భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెన్నా శివ స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అభిమానులు వెన్నా శివను పూలమాలలతో ముంచెత్తి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు,అభిమానులు వెన్నా శివకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,టౌన్ అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,టీడీపీ నాయకులు వీర్ల సూరిబాబు, బొమ్మిడి సత్తిబాబు, రాజాల చిట్టిబాబు, కొయ్యా రమణ, మండల యూత్ ప్రెసిడెంట్ గాబు శివ,యువ నాయకులు జ్యోతుల శివ, రౌతు శివ, ఉల్లి చక్రధర్, గాబు రాజేష్, నాయుడు సూరిబాబు,కీర్తి మురళి,కోలా వెంకట్,గ్రంధి చక్రి,ఉరుకుట్టి శివదుర్గ తదితరులు కార్యక్రమంలో పాల్గొని వెన్నా శివకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తిగా వెన్నా శివకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా తాను నమ్ముకున్న పార్టీ పట్ల నిబద్ధతతో కొనసాగుతూ, తనను నమ్ముకున్న వారి కోసం అండగా నిలిచే వ్యక్తిత్వం వెన్నా శివ సొంతమన్నారు.దివంగత వరుపుల రాజాకు అత్యంత సన్నిహితుడి గా,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రధాన అనుచరుల్లో ఒకరిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. వెన్నా శివ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని అభిమానులు ఆకాంక్షించారు.ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## 4వ దశ రీసర్వే డేటా ఎంట్రీని ఈ నెల 20లోగా పూర్తి చేయాలి




- రీసర్వేలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరి
- ప్రజా సంతృప్తి స్థాయిలను మరింత మెరుగుపరచాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 17**: రీసర్వే 4వ దశకు సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రెవెన్యూ,సర్వే అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లు,రెవెన్యూ, సర్వే అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రీసర్వే, ప్రజా సంతృప్తి స్థాయిలు,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తదితర అంశాలపై మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు.

రీసర్వే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో,పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, భూములపై వాస్తవ అనుభవదారులకు హక్కులు కల్పించే విధంగా నిష్పక్షపాతంగా రీసర్వే చేపట్టాలని స్పష్టం చేశారు.సర్వే నంబర్లు,ఆధార్ నంబర్ల నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్,డిసెంబర్,జనవరి నెలలకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కోసం ఇప్పటి నుంచే ఈ-కేవైసీ,బుక్ ఫర్ ప్రింటింగ్ ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మండలాల వారీగా నిర్దేశించిన గ్రామాల్లో రీసర్వే డేటా ఎంట్రీని వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దార్లకు స్పష్టమైన గడువులు విధించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 412 గ్రామాలకు గాను 50 గ్రామాల్లో రీసర్వే పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డీవోలు,సర్వే ఏడీ ప్రత్యేక చొరవ తీసుకుని పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన అన్ని చర్యలను నిర్దేశిత గడువులోగా పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

సిగ్నల్ సౌకర్యం లేని గ్రామాల్లో కూడా రోవర్స్ సహకారంతో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.భూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అనంతరం ఈ-కేవైసీ, బుక్ ప్రింటింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ వన్ రికార్డులను కూడా తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో ప్రజా సంతృప్తి స్థాయిలను మరింత మెరుగుపరచాలని, సర్వేయర్లు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొంతమంది సర్వేయర్లు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొంటూ, ఆరోపణలకు తావులేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడం ద్వారా ప్రజా సంతృప్తి స్థాయిలను పెంచాలని, వచ్చే నెల నాటికి సంతృప్తి స్థాయిల్లో గణనీయమైన మెరుగుదల కనిపించాలని ఆదేశించారు.రెవెన్యూ క్లినిక్కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్షిస్తూ నోటీసుల జనరేషన్ పూర్తయిందని, నోటీసుల డెలివరీ ప్రక్రియను రానున్న బుధవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించిన పెండెన్సీని పూర్తిగా పరిష్కరించాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రస్తుతం ఫీల్డ్ వర్క్ మాత్రమే పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బుక్ ఏ కాల్, ఎన్‌జీఎస్‌పీ ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో డాక్టర్ డి. తిప్పే నాయక్, ఎన్నికల సూపరింటెండెంట్ జగన్నాథం, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ దశ రీసర్వే డేటా ఎంట్రీని ఈ నెల 20లోగా పూర్తి చేయాలి




- రీసర్వేలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరి
- ప్రజా సంతృప్తి స్థాయిలను మరింత మెరుగుపరచాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 17**: రీసర్వే 4వ దశకు సంబంధించిన డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రెవెన్యూ,సర్వే అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లు,రెవెన్యూ, సర్వే అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రీసర్వే, ప్రజా సంతృప్తి స్థాయిలు,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తదితర అంశాలపై మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు.

రీసర్వే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో,పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, భూములపై వాస్తవ అనుభవదారులకు హక్కులు కల్పించే విధంగా నిష్పక్షపాతంగా రీసర్వే చేపట్టాలని స్పష్టం చేశారు.సర్వే నంబర్లు,ఆధార్ నంబర్ల నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్,డిసెంబర్,జనవరి నెలలకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కోసం ఇప్పటి నుంచే ఈ-కేవైసీ,బుక్ ఫర్ ప్రింటింగ్ ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మండలాల వారీగా నిర్దేశించిన గ్రామాల్లో రీసర్వే డేటా ఎంట్రీని వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దార్లకు స్పష్టమైన గడువులు విధించారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 412 గ్రామాలకు గాను 50 గ్రామాల్లో రీసర్వే పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డీవోలు,సర్వే ఏడీ ప్రత్యేక చొరవ తీసుకుని పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన అన్ని చర్యలను నిర్దేశిత గడువులోగా పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

సిగ్నల్ సౌకర్యం లేని గ్రామాల్లో కూడా రోవర్స్ సహకారంతో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.భూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అనంతరం ఈ-కేవైసీ, బుక్ ప్రింటింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ వన్ రికార్డులను కూడా తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో ప్రజా సంతృప్తి స్థాయిలను మరింత మెరుగుపరచాలని, సర్వేయర్లు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొంతమంది సర్వేయర్లు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొంటూ, ఆరోపణలకు తావులేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడం ద్వారా ప్రజా సంతృప్తి స్థాయిలను పెంచాలని, వచ్చే నెల నాటికి సంతృప్తి స్థాయిల్లో గణనీయమైన మెరుగుదల కనిపించాలని ఆదేశించారు.రెవెన్యూ క్లినిక్కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్షిస్తూ నోటీసుల జనరేషన్ పూర్తయిందని, నోటీసుల డెలివరీ ప్రక్రియను రానున్న బుధవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించిన పెండెన్సీని పూర్తిగా పరిష్కరించాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రస్తుతం ఫీల్డ్ వర్క్ మాత్రమే పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బుక్ ఏ కాల్, ఎన్‌జీఎస్‌పీ ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్వో డాక్టర్ డి. తిప్పే నాయక్, ఎన్నికల సూపరింటెండెంట్ జగన్నాథం, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాసా ' సంస్థ ఆధ్వర్యంలో త్రాగు నీరు పంపు ప్రారంపోత్సవం....






**శంఖవరం పెన్ పవర్ ఆగష్టు 17:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలం, శంఖవరం గ్రామము మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో త్రాగునీరు సమస్య ఎందుర్కొంటున్న పిల్లలకు నాసా " సంస్థ ప్రతినిదులు రాజా కులపతి మైక్ వైజర్ చేతి బోరును ప్రారంభించి పిల్లలకు అంకితం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వెల్సె ఫర్ లైఫ్ డైరెక్టర్ రాజా కుల్లపతి యూ.ఎస్.ఏ నుంచి మైక్వైజర్ మాట్లాడు తం పిల్లల చదువు, ఆరోగ్యం గురించి మాట్లాడటం జరిగినది ఈ కార్యక్రమంలో సీసా" సంస్థ సిబ్బంది మండల కమ్యూనిటీ ఆర్గనై జర్ ఆర్. హేమలత , వి. దొంగబాబు , పె.వి.రత్నం, టి శ్రీను స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర రావు స్టాప్ హాజరు కావడం జరిగింది .

## గణపతి మహిళా సంఘం ఆధ్వర్యంలో 9 రోజుల గంగాహారతి




**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 17:** నగర గణేశ ఉత్సవ సమితి 38వ వార్షికోత్సవం సందర్భంగా సమితి అనుబంధంగా గణపతి మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు సమితి అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు తెలిపారు. తొలుత సిటీ, రూరల్ ప్రాంతాల్లో మహిళా బృందాలను ఏర్పాటు చేసి, నూతన కార్యవర్గంతో జిల్లా గణపతి మహిళా సమితిగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో గణేశ ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేకంగా మహిళా సంఘం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని రమణరాజు తెలిపారు. సోమవారం సూర్యారావుపేటలోని సమితి కార్యాలయంలో మహిళా సంఘం కార్యాచరణ ప్రణాళికపై సమావేశం నిర్వహించారు.జగన్నాధపురంలోని రెండు వంతెనల మధ్య గంగమ్మ ఒడికి సెప్టెంబర్ 23, 24 తేదీల్లో వాడవాడలా పూజించి సమర్పించే నవరాత్రి ప్రతిమలు, పూజా పత్రిలతో జరిగే ప్రధాన నిమజ్జనం రేవు వినాయక సాగర్ వద్ద సెప్టెంబర్ 14 నుంచి 22 వరకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక గంగాహారతి నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి రోజు రాత్రి 8 గంటలకు గంగమ్మ తల్లికి నీరాజనంగా సనాతన సంప్రదాయ పద్ధతిలో కాగడాల వెలుగులో మహిళలు కోటి వత్తుల గంగా హారతి నిర్వహించనున్నట్లు రమణరాజు వివరించారు.సిటీ ప్రాంతంలో చామర్తి నాగమణి వెంకట సత్యనారాయణ, నక్కా సత్య సతీష్, సరోజ నాగరాజు, నాగమణి వీరప్రభాకరరావు, విజయలక్ష్మి, మల్లిక, వెంకటలక్ష్మి, పద్మావతి తదితరులు, రూరల్ ప్రాంతంలో పితాని లీలావతి బృందాలు కార్యక్రమానికి సారథ్యం వహిస్తారని తెలిపారు.రూరల్ ప్రాంతంలో గణపతి మహిళా సంఘం విస్తృతస్థాయి సమావేశం ఆగస్టు 26న జిల్లా ఆహ్వాన కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రంభాల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో బైవే రెసిడెన్సీ మీటింగ్ హాలులో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వాడపల్లి వెంకటేశ్వర స్వామి కి రూ.71.94 లక్షల విలువైన బంగారం కానుక





మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తరఫున 463.920 మిల్లీగ్రాముల బంగారం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 17:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ చందన వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్తి, సేవాభావంతో బంగారు కానుక సమర్పించారు. విశాఖపట్నం కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరఫున తెల్ల శ్రీనివాసరావు, తెల్ల శ్రీలక్ష్మి స్వామివారికి 463.920 మిల్లీగ్రాముల బంగారాన్ని సమర్పించారు. ఈ బంగారం విలువ రూ.71,94,550గా ఉంది.
ఈ సందర్భంగా దాతలు స్వామివారిని దర్శించుకుని స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందించారు. స్వామివారి సేవలో భాగంగా బంగారాన్ని సమర్పించిన దాతలను ఆలయ నిర్వాహకులు అభినందించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ కమిషనర్ ఎం.ఎస్. చక్రధర్ రావు పాల్గొన్నారు. దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. భక్తుల సహకారం, దాతల సేవాభావంతో ఆలయ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు చేరువైన కూటమి ప్రభుత్వం

పోతుల మోహనరావు



**గండేపల్లి,పెన్ పవర్, ఆగస్టు 17**: రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల ప్రగతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు పోతుల మోహనరావు అన్నారు. గండేపల్లి గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం--సంక్షేమం--అభివృద్ధి' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహనరావు ఇంటింటికీ వెళ్లి గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం-2, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు.
గండేపల్లి గ్రామంలో గత రెండేళ్లలో సంక్షేమ పథకాల అమలుతో పాటు సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, సీసీ డ్రైన్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు, ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు, సామాజిక భద్రతా పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగులకు వారి కేటగిరీని బట్టి రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేలు అందుతున్నాయని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కొక్కరికి రూ.13 వేలు చొప్పున అందజేస్తున్నట్లు వివరించారు.
జగ్గంపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మోహనరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ఇప్పర్ల సురేష్, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, ముంగర సూర్యారావు, తణుకు వీర వెంకట సత్యనారాయణ, ఇనుపకోళ్ల సంజీవయ్య, పెనుగాడి నాగరాజు, నాళం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కత్తిపూడి హై స్కూల్ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన....



**శంఖవరం పెన్ పవర్ ఆగష్టు 17:-** శంఖవరం మండలం కత్తిపూడి హైస్కూల్ లో విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి పూర్తి సహకారంతో, కాకినాడ జిల్లా నియంత్రణ సంస్థ వారి ఆదేశానుసారంగా లింక్ వర్కర్ స్కీమ్ అధర్వ్యంలో మొబైల్ ఎల్.ఇ.డి అవేర్నెస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడమైనది. విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యాప్తంగా మొబైల్ ఎల్.ఇ.డి ప్రచారరథంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలియజేసారు. ఎయిడ్స్ సురక్ష - చైతన్య యాత్ర ద్వారా ప్రజలందరికీ, మరీ ముఖ్యంగా యువతకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ, టీనేజ్ పిల్లలు ఎయిడ్స్ వ్యాధి భారిన పడకుండా మరియు 2030 సంవత్సరం నాటికి పూర్తిగా ఈ వ్యాధిని చేయాలని ప్రతీ గ్రామంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రచార రథాలు ద్వారా ప్రచారం చేస్తున్నామని లింక్ వర్కర్ సూపర్వైజర్ రామకృష్ణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లింక్ వర్కర్ రమణమ్మ, హైస్కూల్ ఇంచార్జ్ ఎచ్.ఎమ్ బృంద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బట్లపాలిక హైస్కూల్ అభివృద్ధికి దాతల ముందడుగు



**కె.గంగవరం, పెన్ పవర్,ఆగస్టు 17:** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. కె.గంగవరం మండలం బట్లపాలిక గ్రామ హైస్కూల్ భవన నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు.నిధుల కొరతతో మధ్యలో నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు దాత నిడదవోలు వెంకట సుబ్బరాజు ముందుకు వచ్చారు.భవనం పై అంతస్తు నిర్మాణ బాధ్యతను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరఫున తానే చేపడతానని వాసంశెట్టి సత్యం ప్రకటించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన వంట షెడ్డు నిర్మాణాన్ని రెండు రోజుల్లో ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు.పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన పలువురు దాతలు సుమారు రూ.2 లక్షల వరకు విరాళాలు ప్రకటించారు. దాత నిడదవోలు వెంకట సుబ్బరాజు సమకూర్చిన కంప్యూటర్‌ను వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు చేరువ కావాలంటే కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల కోసం సైకిల్ షెడ్ నిర్మిస్తామని నీటి సంఘం అధ్యక్షుడు గోపు సతీష్ హామీ ఇవ్వగా, పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్‌ను సమకూరుస్తానని బ్రహ్మపురి సొసైటీ అధ్యక్షుడు గడ్డం బన్నీ ప్రకటించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందేలా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని వాసంశెట్టి సత్యం అన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసికట్టుగా ముందుకు రావడం సంతోషకరమన్నారు.
కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కోలంక డీసీసీబీ డైరెక్టర్ విజయరాజు, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బలుసు శివప్రసాద్, బ్రహ్మపురి సొసైటీ అధ్యక్షుడు గడ్డం బన్నీ,నీటి సంఘం అధ్యక్షుడు గోపు సతీష్,కుడుపూరు సొసైటీ అధ్యక్షుడు పత్తి సూరిబాబు, మసకపల్లి ఎంపీటీసీ సభ్యులు కొండేపూడి భవానీ అప్పారావు, కాటే సుబ్రహ్మణ్యం,రవ్వా భూషణం, పర్తంశెట్టి గోవిందు, పెదలంక సర్పంచ్ మేక రామయ్య చౌదరి,తోరం సత్యనారాయణ, కాటే సంజీవి, చోడి శివకేశ్వరరావు,అర్ధంశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోడు సాగు రైతులకు న్యాయం చేయాలి....

## గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు అర్జీ సమర్పించిన అన్నవరం రైతులు....



**శంఖవరం పెన్ పవర్ ఆగష్టు 17:-** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన కొండపోడు సాగు రైతులు తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ కాకినాడలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.
తాము సుమారు 780 సంవత్సరాలుగా కొండపోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని రైతులు తెలిపారు. అయితే గిరిప్రదక్షిణ రోడ్డు నిర్మాణం, అభివృద్ధి పనుల పేరుతో తమ సాగు భూములకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
గిరిప్రదక్షిణ రోడ్డుకు అడ్డంకిగా ఉన్నాయనే కారణంతో కొండపోడు ప్రాంతంలోని జీడిమామిడి, మామిడి తదితర పంట చెట్లను జేసీబీలతో ధ్వంసం చేశారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తమ జీవనాధారమైన సాగు భూములు, పంట చెట్లకు నష్టం వాటిల్లిందని, ఈ విషయంలో సమగ్రంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.
రైతులు సమర్పించిన అర్జీలను కలెక్టర్ సావధానంగా ఆలకించి, సమస్యను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. తమ సమస్యకు అధికారులు సానుకూలంగా స్పందించి, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో రైతులు చేబ్రోలు వాసు, బోడపాటి సోమరాజు, కొవ్వాడ వీర్రాజు, తాడి చిన్న వెంకటేశులు, ఇందుపల్లి రవికుమార్, సిరికోటి నానిబాబు, బోడపాటి లక్ష్మి, రాయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఆవేల్తీ గ్రామంలో నూతన వినాయక, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ.....






**శంఖవరం పెన్ పవర్ ఆగష్టు 17:-** హనుమాన్ దళ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి పంచాయతీ ఆవేల్తి అనే ఆదివాసీ గ్రామంలో నూతన వినాయక, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.
గిరిజన ఆచారాల ప్రకారం ప్రకృతి దైవాలను స్మరిస్తూ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.
పంతులు వంశీ, సతీష్ ఆధ్వర్యంలో వినాయక మరియు ఆంజనేయ స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమాలను సంప్రదాయ బద్ధంగా, గ్రామస్థులందరి భాగస్వామ్యంతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, సాంస్కృతిక నృత్యాలు మరియు సామూహిక భోజనాలతో ఈ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి.
ఈ కార్యక్రమంలో హనుమాన్ దళ్ అధ్యక్షులు గణేష్ కన్నా,వేళంగి సర్పంచ్ మేకల సత్య నారాయణ, పెద్దమల్లపురం సర్పంచ్ గుండు చెంచుబాబు,అవేల్తి గ్రామ పెద్దలు దోము బాలరాజు, కోపురి మల్లేశ్వరరావు, హనుమాన్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆదిత్య విద్యార్థిని ప్రతిభ

## డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానాలు సాధించిన పి. లక్ష్మీ వేద సంహిత

**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026లో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థిని పి. లక్ష్మీ వేద సంహిత సత్తా చాటింది. రెండు విభాగాల్లో ద్వితీయ స్థానాలు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.
తిరుపతి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 11 నుంచి 13 వరకు తిరుపతిలోని ఎస్.వి. యూనివర్సిటీ స్టేడియం (తారకరామ స్పోర్ట్స్ పెవిలియన్)లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో లక్ష్మీ వేద సంహిత కాకినాడ జిల్లా తరఫున పాల్గొంది.
డిస్కస్ త్రో (1 కిలో) విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన ఆమె, షాట్‌పుట్ (4 కిలోలు)లో 9.57 మీటర్ల దూరం విసిరి రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు విభాగాల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీసుకోవాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో రెండు విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదిత్య విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకువచ్చిన పి. లక్ష్మీ వేద సంహితను ఆదిత్య విద్యాసంస్థల




చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ప్రిన్సిపాళ్లు, పీడీ సత్యవతి, అధ్యాపకులు, క్రీడా విభాగ నిర్వాహకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com